YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com
14

# దగ్గుమాటి పద్మాకర్ కథలు విశ్లేషణ

**నూతంగి గోపి**

2nd B.com (general)
D.R.G డిగ్రీ కళాశాల

పెంటపాడు

పశ్చిమ గోధావరి జిల్లా

**పరిచయం:**

దగ్గు మాటి పద్మాకర్ ప్రముఖ కథ రచయిత. ఆయన నెల్లూరు జిల్లాకు చెందినవారు. ఆయన గత 30 సంవత్సరాలుగా కథలు రాస్తున్నారు. ఆయన వెలువరించిన ఒకే ఒక కథ సంకలను ఈస్టటిక్ స్పేస్. కథా సంకలనం పేరు ఇంగ్లీషులో ఉన్నప్పటికీ ఆ శీర్షిక ఆయన కథల్లోనే తాత్వికతను, నేపథ్యాన్ని తెలుపుతుంది. ఇందులో 17 కథలు ఉన్నాయి. ఈ కథ సంపుటికి ప్రముఖ రచయిత వాడరేవు చిన్న వీరభద్రుడు గారు ముందుమాట రాశారు.

**కథలు విశ్లేషణ:**

దగ్గుమాటి.పద్మాకర్ కథలు చదివాను.ఇవి ఏవో అనుకుని,పూను కొని రాసిన కథలు కాదు.పక్కా ప్రణాళిక ప్రకారం శిల్పం,శైలి చూసుకొని రాసిన కథలు కాదు.అతనికి నొప్పులు వచ్చినప్పుడు రాసిన కథలు. జీవితాలను దగ్గర గా చూపుతున్న ఈస్తటిక్ స్పేస్ కథా సంకలనం గురించి కొంత చర్చించే ప్రయత్నం చేస్తున్నాను.. రచయిత లక్షల కొద్దీ అక్షరాలనుధారబోయలేదు.వందల్లోనే అక్షరాలను వాడాడు. రాయాల్సిన వాక్యాలే రాశాడు. చెప్పాల్సిన కథే చెప్పాడు.పిసినారిగా కనబడ్డ విలువైన రచయిత.జీవితాలు దాటిపోలేదు. లోపలి,బయట ప్రపంచాల్ని పరికించి రాసినవి.అతనే రాయగలడు.భవిష్యత్తు సమాజాన్ని చూపించే,చిత్రించిన గుణం కలిగిన రచయిత. ఈ కథలు నాకు చాలా నచ్చాయి.

YOUNG INTELLECTUAL

ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,

మనం కథ రాయాలనుకున్నప్పుడు ఎత్తుగడలు, ముగింపులు,దృష్టి కోణాలు,కంఠస్వరాలు వచ్చి కూర్చుంటాయి.కథ అలా పుట్టాలి.కథకుడు అలా జన్మనివ్వాలి.అప్పుడు కథ చదువరి గుండె ల్లో తిష్ట వేస్తుంది.కదిలిస్తుంది. కదలిక తెస్తుంది .కథకు ఆయుష్షు పెరుగుతుంది. రోగాల పాలు కాదు.ఆరోగ్యం గా ఉంటుంది.పద్మాకర్ కథలు అనారోగ్యం పాలైన కథ కాదు.ఏ వైరస్ సోకె ప్రమాదం లేదు. పద్మాకర్ అంతటి రోగ నిరోధక శక్తి ఇచ్చాడు. నేనేం చెబుతున్నానంటే ఆ రహస్యం అతనికి సహజంగా అబ్బింది.ఆ విషయం ఈ కథల్లో బట్టబయలు అవుతోంది. ఇతని కథ నమ్మేలా ఉంటుంది.కృత్రిమత్వం ఉండదు.ఈ కథల్లోని పాత్రలు ఓటి కుండలు కాదు.ఖాళీ కుండలు కూడా కాదు.గుండె ఆవంలో కాలిన నిండు కుండలు.

యూటర్న్ కథలో కాసేపు మాత్రమే కనిపించే ఓ పసిపిల్ల పేరు శకుంతల,వ్యాపారవేత్త సేన్ కంటే మనల్ని మెలితిప్పుతుంది.s/o అమ్మ అనే కథ చదవండి.ఆత్మకూరు చలపతి కంటే ఆత్మకూరు రంగనాథ రావు మిమ్మల్ని వెంటాడుతాడు.పరిధులు-ప్రమేయాలు కథ చదవండి ఆనందరావు కూతురు, చంద్రావతి అస్తిత్వవాద సిద్ధాంతాల్ని నిలదీస్తుంది.లక్ష రూపాయల కథ చదవండి. మెట్టాగోవిందరెడ్డి బాగా గుర్తుంటాడు.కులం దబాయింపు చూపుతాడు.పతనం కాని మనిషి కథలో నారాయణ, ఇద్దరు తండ్రులు కథలో నర్మద తండ్రి రమణ మూర్తి కంటే,రిక్షా తొక్కే రాఘవులు మనల్ని కుదుపుతాడు.బతుకు అల్లిక చూపుతాడు. ఏడో తరగతి చదివే పున్నమ్మ పాత్ర పడే మానసిక సంఘర్షణ, మనుషులను అంచనా వేసే శక్తి మనకు నేర్పుతుంది.ఒక్కో పాత్ర జీవితానికి దిక్సూచి లా ఉంటాయి.

కథ ప్రారంభ వాక్యాలు:

కథ లోనిప్రారంభ వాక్యాలు కూడా నేరుగా కథలోకి తీసుకెళ్లి…ముగింపులో నిలబెడతాయ్. చాలా ఆసక్తి కరం గా ఉంటాయి. పక్కింటి పుల్లారావు ఆకాశం వైపు చూశాడు. సూర్యుడు అప్పుడే తూర్పు తలుపు తెరిచాడు. బస్సు బయలుదేరింది.సుజాత శూన్యం లోకి చూస్తూఉంది. కనకమ్మ ఎందుకో మౌనం గా ఉంది.లాంటి పేలవమైన ప్రారంభాలు కనబడవు.ఉంటే నిలబడవు.

YOUNG INTELLECTUAL
ESTABLISHED AUGUST - 2024
BILINGUAL (TELUGU AND ENGLISH)- QUARTERLY - MULTIDISCIPLINARY -
OPEN ACCESS - E - JOURNAL FOR DEGREE COLLEGE STUDENTS AND FACULTY
Published by : D. Yeswanth Reddy, c/o. Tirupathi Reddy, 16-183/1, Ramakrishna Colony,
Mylavaram, NTR District, Andhra Pradesh. Pin : 521230, mail ID : yeswanth.devarapalli@gmail.com

"ఈ కథని నా కన్నా మెట్టా గోవింద రెడ్డి బాగా చెప్పగలడని నా నమ్మకం.ఐతే ఆయన కథకుడు కాదు.అంతకన్నా ఆనం.వివేకానందరెడ్డి చెప్పగలడు. కానీ ఈ కథలో మెట్టా గోవింద రెడ్డి ఉండాడు గాని వివేకానందరెడ్డి లేడు. ఇకపోతే నేనె చెప్పాలి"ఇది లక్ష రూపాయల కథ లోని ప్రారంభం. "అంతకు కొన్ని క్షణాల ముందు జరిగిన సందర్భం నుంచి తేరుకుని చీర కొంగును చుట్టూ తిప్పి బొడ్లో దోపుకుని నిటారుగా నిలబడింది ఆమె. "ఇది ఒయాసిస్ కథ ప్రారంభం.

కథ నిలబడాలి అంటే...,నడవాలంటే ప్రారంభం సాదా సీదాగా ఉంటే పాఠకుడికి రచయిత లోకువై పోతాడు.మొదట్లోనే రచయిత వల వేయాలి.ఉచ్చు పన్నాలి. పాఠకుడు ఉక్కిరి,బిక్కిరై ముగింపు వరకు వెళ్లి,తేరుకుని బయటపడాలి.ఫలానాకథ చదివాను రా నాయనా అని దండోరా వేయాలి. ఇంత జరగాలి అంటే కథకుడు అక్షరాలు,పదాలు ఓపిక్కగ్గా, దొరక్క దొరక్క గింజలు దొరికితే పిట్ట ఏరుకుని తింటుంది చూడు అలా దొరకబుచ్చుకోవాలి. పద్మాకర్ సింహభాగం అలానే రాశాడు.

ఒక దుఃఖం రాని సాయంత్రం అనే కథ అవయవదానం పేరుతో జరుగుతున్న వ్యాపారక్రీడ ను చూపిన కథ.ఈ కథ 2018 లో వచ్చింది. ఆ కథ వచ్చిన కొన్నాళ్ళకు రచయత సొంత ఊరు లోనే ఓ ఆసుపత్రి వ్యాపారం బయటకు వచ్చింది. భయంకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. బహుశా కథకుడు ఆవేదన ఇంత త్వరగా నెరవేరడం గొప్ప విజయం.ఇది పద్మాకర్ లో ఉన్న దార్శినికథకు నిదర్శనం. ఇందులోని 17 కథల్లో విభిన్న అంశాలు స్పృశించాడు. మనం ఎలా ఉన్నామో,ఎలా ఉండాలో,ఎక్కడ నిలబడాలో తేల్చుకోమంటున్నాడు.

కథలోని సంభాషణలు:

సంభాషణలు కథను మరో స్థాయికి తీసుకెళుతాయి.నాటకంలో లాగానో, సినిమాటిక్ గానో సంభాషణలు ఉంటే కథ నడవదు. ప్రవహించదు.ఆగిపోతోంది. ఎండిపోతుంది. మాటలు అలా వెళుతూ ఉండాలి.అల్లిక బాగుండాలి.

ఎక్కడ పడితే అక్కడ రచయిత నోరు చేసుకోకూడదు. ఆ గీత బాగా తెలియాలి.అప్పుడు కథ పండుతుంది.గుబాళిస్తుంది. ఆ సంగతి పద్మాకర్ కి తెలుసు. ఇందులో స్త్రీపాత్రలు గొప్పగా కనిపిస్తాయి.ఈ కథకుడి కి స్త్రీ హృదయం ఎక్కువ. నెల్లూరి మాండలిక పదాలు కనిపించడం చాలా సంతోషం.

**భాష:**

ఈ కథలో రచయిత పాత్రచిత భాష వాడారు. వ్యవహారిక మాటలను ఉపయోగించుకున్నారు. నెల్లూరు జిల్లా ప్రాంతం మాటలక పదాలను కూడా ఇందులో మనం గమనించవచ్చు. మందల, కూడు, అబయా, ఎందన్నా, మాపిటేళ, కయ్యి, లాంటి పదాలు చూడవచ్చు. అలాగే ఏ పాత్ర ఏ భాష మాట్లాడాలో ఆ భాషను రచయిత వాడుకున్నాడు. ఏడవ తరగతి చదువుకున్న అలాంటి మాటలనేమాట్లాడుతుంది. మెట్ట గోవిందరెడ్డి తనకు ఏ భాష వచ్చు ఆ భాష మాట్లాడాడు.

**ముగింపు:**

ఒక్క సారి ఈ కథలు చదవండి.అమ్మకో గది లేకపోవడం గురించి చింతిస్తారు. సర్టిఫికెట్ లో అమ్మ పేరు లేకపోవడం గురించి విచారిస్తారు.సంపాదించడం లో కంటే ఇవ్వడం లో ఉండే మజాని తెలుసుకుంటారు. చెమట పూసుకున్న డబ్బు విలువ గుర్తిస్తారు. నువ్వూ, నేను పతనం కాకుండా ఎలా జీవించాలో తెలుస్తుంది. ఐతే చదివిన వెంటనే నువ్వేమి అలా ఐపోవు. కాస్త ఆలోచిస్తావ్.ఆవగింజంత మార్పు వచ్చినా పర్వాలేదు.ఇతని కథ వయస్సు 25 ఏళ్ళు.యూటర్న్,ఈస్తటిక్ స్పేస్,పరిధులు ప్రమేయాలు ,s/oఅమ్మ,, లక్షరూపాయల కథ,పతనం కాని మనిషి,ఒయాసిస్ చాలా గొప్ప కథలు. ఒక భార్య ఒక భర్త,ఇనుపతెర ఇవి లేకున్నా పర్వాలేదు అనిపించింది.పున్నమ్మ కథకు పేరు ,ఇంకోటి ఐతే బాగుండేది. ఏది ఏమైనప్పటికి ఈ కథలు నిప్పు కణికలు.

S /oఅమ్మ అనే కథ చదివి తమిళనాడు ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలలో అమ్మ పేరును కూడా చేర్చాలి అనే నిర్ణయం తీసుకున్నట్టు చదివి, ఆశ్చర్యపోయాను. ఒక రచయిత ఎంత ప్రభావితం చేస్తాడు అనేది ఈ కథ తెలుపుతుంది.

**ఆధార గ్రంథాలు:**

1. ఈ స్తటిక్ స్పేస్- దగ్గుమాటి పద్మాకర్
2. కథా శిల్పం- వల్లంపాటి వెంకటసుబ్బయ్య
3. కథలు ఎట్లా రాస్తారు- మహమ్మద్ ఖధీర్ బాబు